రాగం :

తాళం :

రచన : సత్యవాడ సోదరీమణులు

సంగీతం :

గానం :

# 120. స్వాగతము స్వాగతము స్వాతంత్ర్య లక్ష్మి

ప॥ స్వాగతము స్వాగతము స్వాతంత్ర్య లక్ష్మి
బంగారు వెలుగుల్ల సౌభాగ్యలక్ష్మి ॥స్వాగతము॥

చ॥1 శాంతి పొత్తిళ్ళలో ప్రభవించినావు
రుధిరమ్ము చిందకే ఉదయించినావు
జాతి నేతల స్వార్థ త్యాగాల పంటవై
కాంతులను వెదజల్లి కదలి వచ్చావు ॥స్వాగతము॥

చ॥2 విశ్వమంతా నేడు నీకీర్తి నిండే
నీ యశశ్చంద్రికలు దశదిశలా వెలుగొందె
దాస్య బంధాలను తెగ త్రెంచుకొని నీవు
స్వేచ్ఛారూపిణివై విలసిల్లినావు ॥స్వాగతము॥

చ॥3 నవ్యభారత నందనోద్యానవనిలో
వాసంతలక్ష్మివై సొగసు లొలికేవు
మా యెదలు పికములై ఆలపించేను
నీకు స్వాగతమిచ్చు దివ్యగీతికను ॥స్వాగతము॥